

నీతాఫల్‌మండిలోని సెట్విన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సెట్విన్ విస్తరణకు ఏర్పాట్లు

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, డిసెంబర్ 30: సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్‌మండిలో నిర్మిస్తున్న సెట్విన్ భవనం అదనపు అంతస్తుల నిర్మాణ పనులను పద్మారావు గౌడ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంలో సెట్విన్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతుల విద్యార్థులకు శిక్షణ కల్పించి ఉపాధిని ఏర్పర్చామని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించేందుకు వీలుగా అదనంగా వసతిని కల్పించేందుకు భవనాలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని, వివిధ కోర్సుల నిర్వహణకు వీలుగా భవన సముదాయాన్ని నిర్మించాలని పద్మారావు గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి సెట్విన్ సెంటర్ ఇన్‌చార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుడి డిజిటల్ అరెస్ట్.. రూ.9.55 లక్షలు లూటీ

సైబర్‌ఛీటర్స్‌పై పోలీసులకు ఫిర్యాదు

సిటీబ్యూరో, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ): 'మేము ముంబై పోలీసులం.. మీపై నమోదైన కేసును విచారించాలంటూ' ఓ రిటైర్డు ఉద్యోగి అయిన వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసిన సైబర్‌నేరగాళ్లు రూ. 9.55లక్షలు కాజేశారు. బాధితుడికి వాట్సాప్‌లో కాల్ వచ్చింది.. మేం పోలీసులమని, మీపై మనీలాండరింగ్ కేసు నమోదైందని, మీరు విచారణకు సహకరించాలంటూ కోరారు. లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందంటూ పోలీసు దుస్తులతో వాట్సాప్ వీడియో కాల్‌లో మాట్లాడారు. సుప్రీం కోర్టు మీ దగ్గర సెక్యూరిటీ డిపాజిట్ తీసుకోవాలని ఇచ్చిన ఆర్డర్ కాపీని మీకు పంపిస్తున్నానంటూ నకిలీ పేపర్ కాపీని వాట్సాప్‌లో పంపించారు. దీంతో రూ.9.55లక్షలు ఆర్టీజీఎస్ ద్వారా సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాకు పంపించాడు. ఆ తరువాత మరింత కావాలంటూ డిమాండ్ చేయడంతో తన వద్ద లేవంటూ చెప్పాడు.. అయితే ఫైనాన్సియర్స్ వద్ద తీసుకొని తమకు వెంటనే పంపించాలంటూ సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేస్తూ వచ్చారు. దీంతో బాధితుడికి అనుమానం వచ్చి ఇదంతా మోసమని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

క్షీణిస్తున్న న్యాయవ్యవస్థ సంకల్పం



సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది కాలిన్ గోన్సాల్వేస్

చిక్కడపల్లి, డిసెంబర్ 30: ప్రజల హక్కులు కాపాడే విషయంలో న్యాయవ్యవస్థ సంకల్పం క్షీణిస్తుందని సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది కాలిన్ గోన్సాల్వేస్ అన్నారు. ప్రస్తుత ఫాసిస్ట్ మోదీ పాలనలో ఇది తీవ్రమైన స్థాయికి చేరుకుందని తెలిపారు. అరవింద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫాసిజం నిర్మూలించే లక్ష్యంతో ఐదురోజుల అరవింద్ మెమోరియల్ జాతీయ సెమినార్ చర్చలు 2వ రోజు కొనసాగాయి. సోమవారం జరిగిన సదస్సులో కాలిన్ గోన్సాల్వేస్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని కార్మిక జీవనోపాధి సర్వనాశం కావడానికి పెట్టుబడి దారీ వ్యవస్థ కారణమని అభిప్రాయపడ్డారు. అరవింద్ మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ ఆనంద్‌సింగ్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన ఫాసిస్ట్ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేస్తుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★450 Square Yards, 45 Lakhs 45 Months Monthly (1) Lakh (0)% Interest, (0)% Down Payment, DTCP & RERA Approved Final Layout @ Shadnagar. 9949695027. NT-326927

PLOT FOR SALE

★HMDA Plot for Sale per Sq.yard Rs.17,000/- at Bhongir. Call at any time. Ph: 7997618806. NT-327505

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663. NT-338992-All

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు అంబులెన్స్ మరియు కారు నడుపుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-Par

CHANGE OF NAME

★I, PUPPALA SARITHA, W/o. Puppala Srisailam, R/o. 9-116/D/1/201, Plot No. 255, Sai Nilayam, Laxmi Nagar Colony, Near Kiran International School, Boduppal, K.V. Rangareddy, Telangana-500 092, have Changed My Name as PUPPALA SANITHA, W/o. Puppala Srisailam. NT-327504

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన మర్చిపోండి... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

భూమి కొనాలన్నా "నమస్తే తెలంగాణ" ప్రకటన కాలమ్స్‌లోనే... Cell: 9848077857

చర్లపల్లి/ఫేజ్ : 9182777805	ఉప్పల్, కార్ఖానా : 9182777209	అమీర్‌పేట్, మైత్రీవనం : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125	L.B.నగర్, వనస్థలిపురం : 9182777808	కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205
		బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204

56 కేసులు.. టన్నుకుపైగా గంజాయి స్వాధీనం

ఈ ఏడాది నేరాల వివరాలు వెల్లడించిన రైల్వే ఎస్పీ చందనా దీప్తి

విలేకరుల సమావేశంలో ఈ ఏడాది వివరాలు వెల్లడిస్తున్న రైల్వే ఎస్పీ చందనా దీప్తి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్30: ఏడాది గడువులో మొత్తం 56 కేసుల్లో టన్నుకు పైగా గంజాయిని పట్టుకున్నట్లు రైల్వే ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. మొత్తం కేసుల్లో 38 కేసుల్లో 53 మందిని అదుపులోకి తీసుకుని రూ.2.98 కోట్ల విలువైన 1194.363 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. 2024 సంవత్సరంలో రైల్వే పోలీసుల పరిధిలో జరిగిన నేరాల వివరాలను రైల్వే ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చందనాదీప్తి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంలో మొత్తం 901 చోరీ కేసులు నమోదు కాగా, వాటిలో 142 కేసుల్లో 121 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మొత్తం చోరీకి గురైన రూ.3.44 కోట్ల సొమ్ములో రూ.37.19 లక్షల సొమ్మును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. రికవరీ శాతం 10.80గా నమోదైందన్నారు. 2024 నవంబర్ వరకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా 870 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని అవి పోగొట్టుకున్న వారికి అందజేసినట్లు వివరించారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్‌లలో భాగంగా ఆరు కేసుల్లో 59 మంది అబ్బాయిలు, 25 మంది అమ్మాయిలను రక్షించి, వారిని శిశు సంరక్షణ కమిటీకి అప్పగించామని చెప్పారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీలు జావేద్, కృపాకర్, శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్లు సాయి ఈశ్వర్‌గౌడ్, ఎల్లప్ప, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో.. ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు

- రెండో ముద్దాయికి 20 ఏండ్ల జైలు.. 10వేలు జరిమానా
- బాధిత బాలికకు రూ.10 లక్షల నష్టపరిహారం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ)/సుల్తాన్‌బజార్: సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన బాలికపై జరిగిన లైంగికదాడి కేసులో ప్రధాన నిందితుడు సీనియర్ సిటిజన్ క్లారెన్స్ ఫ్రాన్సిస్(76)కు జీవిత ఖైదుగా, ఈ కేసులో రెండో ముద్దాయిగా ఉన్న పొన్నాల ఆంజనేయులు అలియాస్ అంజీ (31)కు 20 ఏండ్ల జైలు శిక్షను ఖరారు చేస్తూ నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత సోమవారం సంచలన తీర్పు వెల్లడించారు. నిందితులకు రూ.10 వేలు జరిమానా విధిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా జైలు శిక్ష ఉంటుందని తీర్పులో వెల్లడించారు. బాధిత బాలికకు రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్‌రెడ్డి కథనం ప్రకారం.. బాలిక నివసిస్తున్న ఇంటికి పక్కన ఉంటున్న నిందితుడు ఫ్రాన్సిస్ క్యారమ్ ఆడేందుకు రమ్మని పిలిచి లైంగికంగా దాడికి పాల్పడినట్టు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారి డి.భిక్షపతి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సుల్తాన్‌బజార్ ఏసీపీ పి.దేవేందర్ సాక్షుల వాంగ్మూలాల్ని నమోదు చేసి, ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టులను సేకరించి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. 2021లో బంధువు అయిన రెండో ముద్దాయి అంజీ తన ఇంటికి వచ్చి నోరు మూసి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయాల్ని ఎవరికీ తెలియజేయరాదని బాలికను భయపెట్టినట్టు తెలిపారు. ఈ క్రమంలో బాలిక ఆరు నెలల గర్భం దాల్చినట్టు వైద్యుల పరీక్షల ద్వారా బయటపడింది. అకస్మాత్తుగా బాలిక కడుపులో ఉన్న శిశువు చనిపోవడం జరిగిందని, ఆ శిశువును ఉస్మానియా మార్చురీకి తరలించి పోస్టుమార్టం రిపోర్టును పోలీసులు సేకరించారు. నిందితుల రక్తం నమూనాల్ని సేకరించి, గర్భస్థ శిశువు రక్తం డీఎన్ఏ పరీక్షలకు పంపించారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన ప్రత్యేక పోక్సో కోర్టు నిందితులు నేరం చేసినట్టు రుజువుకావడంతో శిక్షలు ఖరారు చేసింది. నిందితులకు యావజ్జీవ శిక్ష పడటంతో బాలిక కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

శంషాబాద్-తుక్కుగూడకు రెండు ఏరో రైడర్ సిటీ ఆర్డినరీ బస్సులు

సిటీబ్యూరో, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ): శంషాబాద్ నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మీదుగా తుక్కుగూడకు రెండు ఏరో రైడర్ సిటీ ఆర్డినరీ బస్సులను జనవరి 1వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సుల్లో రూ.1150తో నెలవారీ బస్‌పాస్‌ను ఎయిర్‌పోర్ట్‌లోని బస్‌స్టాప్ వద్ద పొందవచ్చని వివరించారు. ఈ పాసు సిటీ ఆర్డినరీ, సబర్బన్ సరీస్‌ల్లో కూడా చెల్లుబాటు అవుతుందని, బస్సులు ఉదయం 6 గంటల నుంచి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఇంట్లో దొంగ.. పట్టుకున్న మహిళ

ఊరెళ్లొచ్చేసరికి ఇంట్లో ఉన్న దొంగ.. ఆభరణాలు అపహరణ

ధైర్య సాహసాలతో పట్టుకున్న మహిళ

'డయల్ 100'కు సమాచారమిచ్చి పోలీసులకు పట్టించిన బాధితురాలు

వెంగళరావునగర్, డిసెంబర్ 30: ఓ ఇంటి యజమాని ఊరెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగ ఉన్నాడు.. సెల్‌ఫోన్, వెండి ఆభరణాలన్నీ సర్దేసుకున్నాడు. తిరిగి వెళ్లిపోదామనుకునే లోపు ఆ ఇంటి యజమానిరాలు వచ్చి తలుపుతట్టారు. లోపలున్న దొంగ తలుపు తెరిచాడు. ఇక అంతే.. ఆ దొంగను పట్టుకుని డయల్ 100కు సమాచారం ఇచ్చి పోలీసులకు అప్పగించింది. ఆ మహిళ ధైర్య సాహసాలకు స్థానికులతోపాటు పోలీసులు అభినందించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం... జవహర్‌నగర్‌కు చెందిన టి.లత(38) గృహిణి. ఆమె ఇటీవల వరంగల్ వెళ్లి ఈనెల 29వ తేదీన రాత్రి 7.30 గంటలకు తన ఇంటికి తిరిగొచ్చింది. అయితే ఇంటి తలుపు లోపల నుంచి గడియ బిగించి ఉన్నది. తలుపు బాదిన ఆమె తలుపు తీయాలని కేకలు వేయడంతో ఇంటి లోపల ఉన్న దొంగ వచ్చి తలుపు తెరిచాడు. ఇంట్లోని బీరువాలో దాచిన వెండి బ్రాస్‌లైట్, మొబైల్ ఫోన్‌ను సర్దేసుకుని పారిపోతున్న దొంగను ధైర్య సాహసాలు ప్రదర్శించి గట్టిగా పట్టుకున్నది. డయల్ 100కు సమాచారం అందించడంతో మధురానగర్ పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పట్టుబడిన దొంగ జవహర్‌నగర్‌కు చెందిన యువకుడిగా పోలీసులు గుర్తించారు. తెగువ చూపి సాహసంతో దొంగను పట్టుకున్న గృహిణి లతను పోలీసులు, స్థానికులు అభినందించారు.

యూరప్‌లో ఉద్యోగమంటూ మోసం

దంపతులపై చీటింగ్ కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 30: యూరప్‌లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి మోసం చేసిన దంపతులపై జూబ్లీహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటగిరిలో నివాసం ఉంటున్న ఎ.శివప్రసాద్ అనే వ్యక్తి ఓ రెస్టారెంట్‌లో స్టోర్ ఇన్‌చార్జిగా పని చేస్తుంటాడు. ఏడాది కిందట స్నేహితుడి ద్వారా గడ్డం రమేశ్(51) అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. గాజుల రామారం సమీపంలోని హెచ్ఏఎల్ కాలనీకి చెందిన రమేశ్ తాను ఎన్ఆర్ఐని అని, తనకు యూరప్‌లో పలు సంస్థలతో పరిచయాలు ఉన్నాయని నమ్మించాడు. తనతోపాటు తన భార్య గడ్డం ఉమారాణి పలువురు వ్యక్తులకు యూరప్‌లోని పోలండ్, స్లోవేకియా, లిథువేనియా తదితర దేశాల్లో ఉద్యోగాలు ఇప్పించానని, వారంతా అక్కడ సంతోషంగా ఉన్నారని చెప్పారు. తనకు కూడా ఉద్యోగం చూపించాలని శివప్రసాద్ కోరగా.. పలు దఫాలుగా ఖర్చుల కోసం అంటూ గడ్డం రమేశ్, గడ్డం ఉమారాణి దంపతులు రూ.4లక్షలు వసూలు చేశారు. అయితే ఏడాది గడిచినా ఉద్యోగం రాకపోవడంతో పాటు పలువురు వ్యక్తులను ఇదే విధంగా మోసం చేసినట్లు తెలుసుకున్న శివప్రసాద్ గట్టిగా నిలదీయగా.. రూ.1.30లక్షలు తిరిగి ఇచ్చేశాడు. మిగిలిన రూ.2.70లక్షలు అడిగితే తప్పుడు కేసులు పెడ్తానంటూ బెదిరించడంతోపాటు ముఖం చాటేశాడు. ఈ మేరకు బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 406, 420, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భవనం పై నుంచి పడి ఒకరి మృతి

రామయ్య(ఫైల్)

జీడిమెట్ల, డిసెంబర్ 30: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నాలుగో అంతస్తు పైనుంచి పడి మృతి చెందిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కొనకానమెట్ల మండలం సిద్ధవరం గ్రామానికి చెందిన చెంచురామయ్య(45) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జీడిమెట్ల ఎస్ఆర్‌నాయక్‌నగర్‌లో ఉంటూ బోల్లారంలోని ధర్మల్ సిస్టమ్స్‌లో పని చేస్తున్నాడు. కాగా, చెంచు రామయ్య కుటుంబం ఎస్ఆర్‌నాయక్ నగర్‌లోని ఓ ఇంటి నాలుగో అంతస్తులో అద్దెకు ఉంటున్నారు. రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి 9 గంటలకు చెంచురామయ్య సిగరెట్ తాగేందుకు నాలుగవ అంతస్తు పైకి ఎక్కాడు. అక్కడే గోడపై కూర్చుని సిగరెట్ తాగుతుండగా.. ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. అతను ఎంతకు ఇంట్లోకి రాకపోవడంతో అటు నుంచి అటే నైట్ డ్యూటీకి వెళ్లాడని రామయ్య భార్య విజయలక్ష్మి భావించింది. సోమవారం తెల్లవారుజామున వాచ్‌మన్ వచ్చి రామయ్య బిల్డింగ్‌పై నుంచి పడి మృతి చెంది ఉన్నాడని మృతుడి భార్యకు తెలిపాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాడీ వార్న్ కెమెరాలతో మరింత పారదర్శకత

సిబ్బందికి 50 బాడీ కెమెరాలు అందించిన సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ): ట్రాఫిక్ విభాగంలో ప్రజలకు మరింత పారదర్శకంగా పోలీసులు సేవలందించడంలో భాగంగా రాచకొండ కమిషనరేట్‌లో బాడీ వార్న్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చినట్లు పోలీస్ కమిషర్ సుధీర్‌బాబు తెలిపారు. సోమవారం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 50 మంది ట్రాఫిక్ అధికారులకు ఈ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారదర్శకత, జవాబుదారీతనం, అధికారులు ప్రజలతో మెలిగే విధానం, తద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే దానికి కెమెరాలే సాక్ష్యం చూపుతాయన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ట్రాఫిక్ ఎస్సైలు, సీఐలకు ఈ కెమెరాలను అందించినట్లు సీపీ తెలిపారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ డీసీపీలు వి.శ్రీనివాసులు, మల్లారెడ్డి, ఎస్ ఓటీ డీసీపీలు రమణారెడ్డి, మురళీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కూలీ డబ్బులు అడిగినందుకు హత్య

బండ్లగూడ, డిసెంబర్ 30: చేసిన పనులకు డబ్బులు ఇవ్వమని అడిగిన పాపానికి ఓ వ్యక్తి ఆ కూలీని హత్య చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... బుద్వేల్ గ్రామంలో నివాసం ఉండే లాలు గాని సాయికుమార్(32)కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఆదివారం సాయికుమార్ తనతో పని చేయించిన వ్యక్తి బులిసెట్టి శ్రీనివాస్‌ను చేసిన పనికి డబ్బులు ఇవ్వాలని అడిగాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. బుద్వేల్‌లోని రాత్రి భారత్ పెట్రోల్ పంపు వద్ద సాయికుమార్‌ను బులిసెట్టి శ్రీనివాస్ మ్యానుహోల్ మూతతో మోది హత్య చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

లిఫ్ట్ ఇస్తే.. డబ్బులు లాగారు..

దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు మహిళల అరెస్టు

నిందితులు భాగ్య, వెన్నెల

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఒంటరిగా వెళ్తున్న వారిని లిఫ్ట్ అడిగి, బెదిరించి, దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు మహిళలను లాలాగూడ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం... నవంబర్ 6వ తేదీన సాయంత్రం నాగారానికి చెందిన టీజీ జెన్‌కో ఉద్యోగి(53) తార్నాక మీదుగా తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తార్నాక బస్‌స్టాప్‌లో వేచి ఉన్న మల్కాజిగిరికి చెందిన భాగ్య(44) లాలాపేట వరకు లిఫ్ట్ ఇవ్వాలని కోరింది. దీంతో అతడు ఆమెకు లిఫ్ట్ ఇవ్వగా, లాలాపేటకు వరకు చేరుకున్న తరువాత తనకు మోకాళ్ల నొప్పులు ఉన్నాయని, ఇంటి వరకు దించాలని విజ్ఞప్తి చేసింది. అనంతరం లాలాపేటలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్ సమీపంలోకి చేరుకోగానే భాగ్య ఆ అతడిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరించ సాగింది. దాంతో భయపడిపోయిన ఆ వ్యక్తి ఫోన్‌పే ద్వారా భాగ్యకు రూ.95వేలు పంపించాడు. అయినా ఆమె అతడిని వదలకపోవడంతోపాటు కుషాయిగూడలోని ఏటీఎం వద్దకు తీసుకెళ్లి నగదును సైతం తీసుకున్నది. ఇలా ఫోన్‌పే, ఏటీఎం ద్వారా మొత్తం రూ.1,50,000 అతడి నుంచి బలవంతంగా తీసుకున్నది. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 3వ తేదీన భాగ్య మేనకోడలైన వెన్నెల(20) బాధితుడికి ఫోన్ చేసి, తాను డీటీడీసీ కొరియర్ ఉద్యోగినంటూ పరిచయం చేసుకున్నది. మీకు ఒక కొరియర్ వచ్చిందని, దానిని తీసుకునేందుకు కుషాయిగూడలోని డీమార్ట్ సమీపానికి రావాలని సూచించింది. బాధితుడు ఆ ప్రదేశానికి చేరుకోగానే, అతడిని బెదిరించి రూ.1,70,000 తీసుకున్నది. ఈనెల 23వ తేదీన నిందితులిద్దరూ కలిసి బాధితుడి ఇంటి వద్ద రెక్కీ నిర్వహిస్తుండగా, అది గమనించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. విచారణలో నిందితులు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇలాంటి నేరాలు గతంలో కూడా చేసినట్లు అంగీకరించారు. ప్రజలు ఇలాంటి నేరాల పట్ల అప్రమత్తతో ఉండాలని పోలీసులు సూచించారు.

పెండ్లికి ఒప్పుకోలేదని..టీవీ నటికి వేధింపులు

బంజారాహిల్స్, డిసెంబర్ 30: తనతో పెండ్లికి ఒప్పుకోలేదన్న కక్షతో టీవీ నటిని వేధింపులకు గురిచేస్తున్న ఓ వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మహిళ(29)శ్రీకృష్ణానగర్‌లో నివాసం ఉంటూ టీవీ సీరియళ్లలో నటిస్తుంటున్నది. ఆమె రెండేండ్ల కిందట భర్తతో విడిపోయి తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నది. కాగా, మూడు నెలల కిందట బత్తుల ఫణితేజ అనే వ్యక్తి ఆమెకు పరిచయం అయ్యాడు. కొన్నాళ్లపాటు స్నేహంగా నటించిన ఫణితేజ నెలరోజుల కిందట పెండ్లి చేసుకుందామని కోరాడు. అయితే తనకు ఇద్దరు పిల్లలున్నారని, పెండ్లి చేసుకోలేనని చెప్పింది. దీంతో ఆమెపై కక్ష కట్టిన ఫణితేజ చెడుగా ప్రచారం చేయడంతోపాటు అసభ్యకరమైన వీడియోలు పంపించడం, బెదిరింపులకు పాల్పడ్డాడు. అతడి వేధింపులు ఎక్కువ కావడంతో బాధిత మహిళ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బీఎన్ఎస్ 75(2),78(2), 79, 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బెంగళూరు నుంచి వచ్చి తప్పిపోయాడు..

తప్పిపోయిన జగ్గర్ హుస్సేన్(ఫైల్)

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30: బతుకుదెరువు కోసం నగరానికి బెంగళూరు నుంచి వలస వచ్చిన ఓ యువకుడు తప్పిపోయిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం... బెంగళూరుకు చెందిన జగ్గర్ హుస్సేన్(28) గత మూడు రోజుల కిందట దేవరాయాంజల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో టెక్నీషియన్‌గా పని చేసేందుకు వచ్చాడు. అయితే ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం సమయంలో భోజనం చేసేందుకు బయటకు వెళ్లాడు. కానీ తిరిగి కంపెనీ వద్దకు చేరుకోకపోవడంతో తోటి వర్కర్స్ ఆచూకీ కోసం వెతికారు. ఎక్కడా కన్పించకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్ వాడొద్దని తండ్రి మందలింపు

మనస్తాపంతో కుమార్తె అదృశ్యం